నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం
27 జనవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# అన్నిరంగాల్లో జిల్లా సర్వతో ముఖాభివృద్ధి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జిల్లాను అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రజాప్రతినిధుల సూచనలు సహకారంతో, సమిష్టి కృషితో జిల్లా యంత్రాంగం సమర్ధవంతంగా అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టరు ఎస్ నాగలక్ష్మి తెలిపారు. ఆదివారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి జాతీయ పతాకావిష్కరణ చేసి పోలీస్ పెరేడ్‌ను పరిశీలించారు. పోలీసు బలగాలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, శాసనసభ్యులు గల్లా మాధవి, మహమ్మద్ నసీర్ అహ్మద్, తెనాలి శ్రావణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు , అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాథ్, అడిషనల్ ఎస్పీ సుప్రజ, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి సందేశమిస్తూ జిల్లాకు చెందిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఎన్నో త్యాగాలు చేశారని, వారికి నివాళు లర్పిస్తున్నామన్నారు. ఎందరో మహనీయులు, మేధావుల కృషివల్ల భారత రాజ్యాంగం రూపొందించబడి, 1950 మిగతా 3వ పేజీలో

- జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి వెల్లడి
- అభివృద్ధి ప్రదాత సీఎం చంద్రబాబు
- జిల్లా అభివృద్ధిలో ముందడుగు వేస్తున్న ఎమ్మెల్యేలు
- పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు









## శివశక్తి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రజాసేవే లక్ష్యంగా శివశక్తి లీలా & అంజన్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అన్నారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా శంకర కంటి ఆసుపత్రి సహకారం తో శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, సతీమణి లీలావతి దంపతులు ప్రారంభించారు. చీఫ్ విఫ్ జీవి మాట్లాడుతూ గత 30ఏళ్లగా శివశక్తి ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజలను ఆదుకోవడం జరిగిందన్నారు. కంటి చూపు లేక ఇబ్బంది పడుతున్న అవ్వ తాతలకు ఆపరేషన్లు చేయించి కంటి చూపునివ్వడంలో తనకెంతో మిగతా 3వ పేజీలో



శుభాకాంక్షలు







గణతంత్ర వేడుకల్లో ఉత్తమ సేవ పురస్కార అవార్డులు అందుకున్న పౌర సంబంధాలశాఖ డిప్యూటీ డైరెక్టర్ అబ్దుల్ రఫీక్, డివిజనల్ పౌర సంబంధాల అధికారి జె. శ్యామ్ కుమార్, టైపిస్ట్ సి.హెచ్. శివరామకృష్ణ లు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి గారి చేతుల మీదగా ప్రశంసా పత్రాలు అందుకున్న సందర్భముగా శుభాకాంక్షలతో...

మీ

గుంటూరు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయ సిబ్బంది

## నేడు గుంటూరులో బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలకు సత్కారం

### గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి,ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10.00 గం.లకు గుంటూరు వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అభినందన సత్కారము, అభినందన జరుగుతుందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో ఉన్న అన్ని డివిజన్ నుండి బిసి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు. ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారితో కలిసి కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు మరియు పార్టీ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం బిసిలకు పెద్ద ఎత్తున చట్ట సభల్లో మరియు పార్టీలో సముచిత స్థానం కల్పించినదని, దీని వలన బిసి అంటే బ్యాక్ వార్డ్ క్యాస్ట్ అనే అపోహ నుండి బ్యాక్ బోన్ ఆఫ్ పార్టీ అనే స్థాయికి చంద్రబాబు నాయుడు బిసిలను తీసుకొని వచ్చారని, దీనికి కృతజ్ఞతలు తెలుపుతూ బిసి ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలకు పెద్దఎత్తున అభినందన సత్కారము, సభ ఏర్పాటు చేయటం జరిగిందని దీనికి ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రులు కింజరాపు రాంమోహన్ నాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్, పల్లా శ్రీనివాస్ (ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు) గౌరవ అతిథులుగా కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, శ్రీమతి సవిత, కొలుసు పార్థ సారధి, సత్య కుమార్ యాదవ్, కొండపల్లి శ్రీనివాస్, వాసంశెట్టి సుభాష్ మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజాప్రతినిధులు, కార్పోరేషన్ల చైర్మన్లు హాజరుకానున్నారని, కాబట్టి ఈ కార్యక్రమాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎన్డీయే కూటమి నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

## రాజారావు సేవలకు ప్రభుత్వం గుర్తింపు



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరులో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతుల మీదుగా అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గుంటూరు రీజినల్ ల్యాబ్ లో సీనియర్ అనలిస్ట్ గా విధులు నిర్వహిస్తూనే , పల్నాడు జిల్లా ల్యాబ్ కు డి.డి.ఓ గానూ, విజయవాడ ల్యాబ్ ఇన్ చార్జి గానూ అలాగే ఏడు జిల్లాల్లో అనగా గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, నర్సరావుపేట, కృష్ణ, యన్టీఆర్ జిల్లా ల పరిధిలో ఎక్కడ ఏ మున్సిపాలిటీలో పరిధిలోనైనా అవుట్ బ్రేక్స్ వచ్చినప్పుడు వెంటనే స్పందించివినుకొండ రాజారావు విశేష సేవలు అందిస్తున్నట్లుగా ప్రభుత్వం గుర్తించింది. ఆయన పరిధి పెరిగినప్పటికి శ్రమ అనుకోకుండా చొరవ తీసుకుని కలుషిత మైన ఆహర, నీటి నాణ్యత పరీక్షలు చేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తున్న విధానాలకు, సేవలకు గుర్తుగా ప్రభుత్వం ప్రోత్సాహకంగా ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రం అందుకోవటం ఆనందంగా ఉందని, వినుకొండ రాజారావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వినుకొండ రాజారావు మాట్లాడుతూ 33 సంవత్సరాలుగా అనేక క్యాడర్ ల లో విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. సీనియర్ ఎనలిస్ట్ గా గెజిటెడ్ ఆఫీసర్ హోదా పొందిన తర్వాత మొదటిసారిగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ గుర్తింపు వల్ల నా బాధ్యత మరింతగా పెరిగిందని డిపార్ట్ మెంట్ కు మంచి పేరు తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తానని, బాధ్యత కంటే జవాబుదారుతనం నాకిష్టం అని వినుకొండ రాజారావు తెలియజేశారు.

## జి జి హెచ్‌లో క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి నాదెండ్ల

**గుంటూరు జిల్లా ఏటి దినపత్రిక సూర్య బ్యూరో**

- ఏలూరులో.గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన
- మూడేళ్ల బాలుడు మృతి



గ్యాస్ సిలెండర్ పేలిన ఘటనలో కాలిన గాయాలతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చేరిన క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పరామర్శించారు. ముందుగా ఐసీయు లో చికిత్స పొందుతున్న వారిని ,జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకు న్నారు. అనంతరం మంత్రి మీడియా వారితో మాట్లాడుతూ 24 వ తేది శుక్రవారం రాత్రి ఏలూరు జిల్లా మందవల్లి మండలం శోభనాద్రిపురం గ్రామంలో ప్రమాదవశాత్తో జరిగిన అగ్నిప్రమాదంలో 14 మంది గాయపడగా, అందులో ఏడుగురిని మెరుగైన వైద్య సేవలు అందించడానికి గుంటూరు జీజీహెచ్‌కు తీసుకురావడం జరిగిందన్నారు. దురదృష్టవశాత్తో ఈ రోజు ఉదయం మూడు సంవత్సరాల బాలుడు మృతి చెందడం జరిగిందన్నారు. 80 శాతం కాలిన గాయాలతో ఐసియులో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా వుందని , మిగిలిన నలుగురికి 50 నుండి 60 శాతం కాలిన గాయాలు అయ్యాయన్నారు. వీరి కుటుంబా లను పరామర్శించి పరిస్థితిని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నష్టపరిహారం అందించడం జరుగుతుం దన్నారు. వీరంతా చాలా పేద కుటుం బాలకు చెందిన వారని , రోజు వారి కూలి చేసుకొని జీవించే వారని ,జరిగిన సంఘటన చాలా బాధాకరమన్నారు. ఖచ్చిత ంగా ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ఏలూరు ,గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు శ్రమిస్తున్నా రన్నారు. గుంటూరు జీజీహెచ్ లో బర్నింగ్ వార్డు లేకపోవడం ఖచ్చితంగా ఒక లోటేనని , బర్నింగ్ వార్డు ఆవశ్యకత ఎంతైనా వుందని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ప్రజాప్రతినిధులు అందరూ ఈ విషయమై చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుం దన్నారు. జీజీహెచ్ కు పూర్వ వైభవం తీసుకువచ్చేలా , రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా మంచి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.శ్రీనివాస రావు, డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.యస్.యస్.వి. రమణ, గుంటూరు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదే వేంకటేశ్వర రావు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞాన్ యూనివర్శిటీలో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం భారత 76వ గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు యుద్ధాల్లో వీర మరణం పొందిన సైనికులకు నివాళిగా ఏర్పాటు చేసిన అమర్ జవాన్ స్థూపానికి ముందుగా నివాళులర్పించి జ్యోతి వెలిగించారు. విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ, ఎన్‌సీసీ పరేడ్ ఎంతగానో ఆకర్షించాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ గడిచిన 76 ఏళ్లలో మన దేశం అనేక రంగాల్లో విస్తృతంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలన్నారు. మహనీయుల త్యాగాల వల్లనే దేశ స్వాతంత్ర్యం సాధ్యమైందని, యువత దేశ నాయకులను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని సూచించారు. విద్యార్థులు సామాజిక సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కనుగొన్నప్పుడే తమ దేశానికి వారు అసలైన సేవలు అందించనట్లవుతారని యువతను ఉద్దేశించి చెప్పారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో ఉన్నతిని మనం సాధించాల్సి ఉందన్నారు. మన యువత శారీరక, మానసిక దృఢత్వం మన దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. తమకు నచ్చిన రంగాల్లో యువత నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రాథమిక హక్కులను ఎలాగైతే వినియోగించుకుంటున్నారో ప్రాథమిక విధులను కూడా అలాగే పాటించాలన్నారు. 1950 జనవరి 26 నుంచి మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఇదే రోజున బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయి మన దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యాంగా ఏర్పాటయిందని గుర్తుచేశారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించిందని పేర్కొన్నారు. విద్యార్థులు యంగ్ ఇండియాను నిర్మించాలని కోరారు. విద్యార్థులు వినూత్నంగా ఆలోచిస్తే సరికొత్త ఆవిష్కరణలను సృష్టించవచ్చునన్నారు. దేశ అభివృద్ధికి మీరేం చేయగలరో ఆలోచించండని, మనం అభివృద్ధి చెందితే దేశం కూడా అభివృద్ధి చెందినట్లే అని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి రక్తం బొట్టు దేశం కోసం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్
- రక్తదానం ప్రాణదానంతో సమానం




ప్రతి రక్తం బొట్టు దేశం అనే నినాదంలో గణతంత్ర దినోత్సవాన రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరులోని స్టార్ కన్వెన్షన్ లో తలసీమియా అమరావతి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సమైక్యతను కాపాడుకుంటూ ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు అత్యవసర సమయంలో రక్తం అందించడం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. బోర్డర్ లో సైనికులు సేవ చేస్తుంటే.. ఇక్కడ సేవా కార్యక్రమాల ద్వారా సమాజ సేవ చేస్తున్నారని వివరించారు. గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదని, రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తు చేస్తుందని వివరించారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువతకు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మునీర్ ఖాన్, ఎండి జాబిర్, షేక్ ఇర్ఫాన్ ఉల్లా, జహీర్, సలాం, రియాజుద్దీన్, షౌఖత్, ఫారూఖ్ కార్యక్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో జిల్లా సర్వతోముఖాభివృద్ధి







(మొదటి పేజీ తరువాయి)

జనవరి 26వ తేదీ నుండి అమలులోకి వచ్చిందని, ఈ శుభ దినమున మన దేశము ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా ఏర్పడిందన్నారు. ఈ సందర్భముగా భారత రాజ్యాంగ రూపకర్త బాబా సాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ గారిని స్మరించుకొని, నివాళు లర్పించటం మనందరి కర్తవ్యం అన్నారు. 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. జిల్లాలో ప్రభుత్వ శాఖలలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, సంక్షేమ అభివృద్ధి పథకాలు , శాఖల వారీగా సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టరు వివరించారు.

**ప్రభుత్వ శాఖలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన:-**

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరిస్తూ శకటాల ప్రదర్శన కొనసాగింది. ప్రకృతి వ్యవసాయం, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ఇతర పథకాల పై వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, మన పాఠశాల మన భవిష్యత్, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రా పథకం , విద్యాశాఖలో అమలు చేస్తున్న పథకాల పై విద్యా శాఖ %-% సమగ్ర శిక్ష శాఖ, క్యాన్సర్ స్క్రీనింగ్, హెచ్ ఎం పీ వీ అవగాహన,108,104 సేవలపై జిల్లా వైద్యారోగ్యశాఖ, పీఎంఎవై , ఎన్ టీ ఆర్ నగర్ ఇళ్ళ నిర్మాణం పై గృహనిర్మాణ సంస్థ, ఉన్నతి మహిళా శక్తి ఆటో, రూఫ్ టాప్ సోలార్, డ్వాక్ర సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాల పంపిణీ తదితర సంక్షేమ కార్యక్రమాలపై డీఆర్డీఏ- వెలుగు పథకం శాఖ, వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛ స్వర్ణ గ్రామాల సాధన పై జిల్లా పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ , దీపం 2 పథకం , మద్ధతు ధరకు దాన్యం కొనుగోలు తదితర కార్యక్రమాలపై పౌరసరఫరాలు శాఖ సంస్థ, స్వచ్ఛతా హీ సేవా పై గుంటూరు నగరపాలక సంస్థ, రహదారి భద్రతా నిబంధనలపై జిల్లా రవాణాశాఖ, సక్షమ్ అంగన్ వాడీ ఫౌండేషన్ స్కూలు ఇతర కార్యక్రమాలపై జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, అగ్నిప్రమాదాల నివారణ, విపత్తుల సహాయ చర్యలకు వినియోగించే అత్యాధునిక సామగ్రి పై రాష్ట్రవిపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖల శకటాల పెరేడ్ ను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి , ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పరిశీలించారు.

**దేశభక్తి స్ఫూర్తితో కొనసాగిన విధ్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు:-**

జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యకార్య క్రమాలు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను కీర్తిస్తూ, దేశభక్తిని చాటేలా కొనసాగాయి. శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్, శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఇంగ్గిష్ మీడియం ఉన్నత పాఠశాల, సెయింట్ జోసఫ్స్ ఇంగ్లీషు మీడియం స్కూలు, సెయింట్ లారెన్స్ ఇంగ్లీషుమీడియం స్కూలు, ఆక్స్ ఫర్డ్ హైస్కూలు, డీల్లీ పబ్లిక్ స్కూలు విద్యార్థులు దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు. పోలీస్ శాఖ డాగ్ షో, మహిళా మీకోసం - మీ సంరక్షణే మా సంకల్పం స్కిట్ లు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలో పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ కు మొదటి బహుమతి, సెయింట్ లారెన్స్ పబ్లిక్ స్కూల్ కు ద్వితీయ బహుమతి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కు తృతీయ బహుమతి ని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అందించారు. శకటాల ప్రదర్శనలో జిల్లా విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ మొదటి బహుమతి, గుంటూరు నగరపాలక సంస్థ కు ద్వితీయ బహుమతి, గృహనిర్మాణ సంస్థకు తృతీయ బహుమతి జిల్లా కలెక్టరు అందించారు. ప్రభుత్వ శాఖలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి, స్వచ్ఛందసేవా సంస్థ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ప్రశంసా పత్రాలు అందించారు. గణతంత్రదినోత్సవం సందర్భంగా జిల్లాలోని స్వాతంత్ర్య సమరయోదులు, అమరవీరుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర్య సమర యోధులు అనుమోలు సూరయ్య కు రెండు సెంట్ల ఇంటి నివేశ స్థలం పట్టాను అందించారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ, జిల్లా ఉద్యావన శాఖ, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి-వెలుగు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శాఖ, జిల్లా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ దివ్యాంగుల సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ, జిల్లా నీటి యాజమాన్యం సంస్థ, చేనేత జౌళి శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ, జిల్లా పోలీస్ శాఖ, సీపీడీసీఎల్, పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి , జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు పరిశీలించారు. స్టాల్స్ ప్రదర్శనలో మొదటి స్థానం సాధించిన వ్యవసాయశాఖ, ద్వితియ స్థానం సాధించిన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, తృతీయ స్థానం సాధించిన జిల్లా గ్రామీణాభివృద్ధి - వెలుగు శాఖ, కన్సులేషన్ బహుమతి జిల్లా పశు సంవర్ధక శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మెమోంటోలను అందించారు. ఏపీఎంఐపీ శాఖ ద్వారా 22 మంది లబ్ధిదారులకు రూ. 10 లక్షల విలువ కలిగిన స్పింకర్లు, స్ప్రేయర్ల మంజూరు పత్రాలను, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధర్వంలో వృత్తి విద్యా నైపుణ్యాలలో శిక్షణ పొందిన నిరుద్యోగులకు సర్టిఫికేట్లు, జాబ్ మేళాలో అర్హత సాధించిన అభ్యర్ధులకు ఆఫర్ లెటర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా విధ్యార్ధులకు ల్యాప్ టాప్‌లు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎపి ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, ఏపీ టెక్నాలజీస్ సర్వీస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, డిప్యూటీ మేయరు సజీలా, జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, ఆర్డిఓ కె. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు , లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి , సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ జి. లక్ష్మీ, జిల్లా సప్లయ్ అధికారిణి పి. కోమలి పద్మ , జాయింట్ రిజిస్టర్ డిస్ట్రిక్ట్ కో ఆపారేటివ్ ఎం. వీరాచారి , ఏ. డి ట్రాన్స్ జెండర్ మరియు సీనియర్ సిటిజన్స్ సిహెచ్. సువార్త , అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సమగ్ర శిక్ష జి. విజయ లక్ష్మీ , డిస్ట్రిక్ట్ డిజాస్టర్ ఫైర్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస రెడ్డి , డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్ పి. గాలి దేముడు , డిడి గ్రౌండ్ వాటర్ డి. వందనం , జిల్లా హార్టి కల్చర్ అధికారి బి. రవీంద్ర బాబు , పీడీ ఏపిఎంఐపి ఎల్.వజ్రశ్రీ, డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ, ఎన్ టీ ఆర్ వైద్య సేవ ట్రస్ట్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డా. సిహెచ్. విజయ్ ప్రకాష్ , ఎస్ ఈ పంచాయితీ రాజ్ జి.బ్రహ్మయ్య, సిపిఓ శేషశ్రీ , డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ డి. శైలజ, ఎస్. ఈ ఆర్ అండ్ బి ఆర్. శ్రీనివాస మూర్తి, ఎస్. ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ కె. కళ్యాణ్ చక్రవర్తి, సాంఘీక సంక్షేమ అధికారి డి.మధుసూధన రావు, డిఎస్డిఓ ఓ.నరసింహ రావు, ఈడి బీసీ కార్పొరేషన్ కె. మయూరి, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎం హిమ శైలజ, పీడీ హౌసింగ్ జె. వి. ఎస్.ఆర్.కె.వి. ప్రసాద్, ఎస్ ఈ ఇరిగేషన్ పి. వెంకట రత్నం, డీడీ మైన్స్ అండ్ జియాలజీ డి.వెంకట సాయి, జిల్లా పంచాయితీ అధికారి బి. వి. నాగసాయి కుమార్, పీడీ డీఆర్డీఏ టీవి. విజయలక్ష్మీ, పీడీ డ్వామా వి. శంకర్ , ఏ.డి సర్వే ఏ.పవన్ కుమార్, డీటీసీ కె.సీతరామిరెడ్డి , డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టఇవర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎం.వి.శివకుమార్ రెడ్డి తదితర జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబసభ్యులు, విద్యార్థులు, ప్రజలు, పాల్గొన్నారు.








## సీఐడీ కస్టడీలో నాపై దాడి చేసిన వారిని గుర్తించా

### డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు వెల్లడి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



సీఐడీ కస్టడీలో ఉన్న సమయంలో తనపై దాడి చేసిన వారిని గుర్తించానని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు వెల్లడించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఎంపీగా ఉన్న ఆయన్ని అప్పట్లో సీఐడీ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సీఐడీ కస్టడీలో ఆయన్ని చిత్రహింసలకు గురిచేసి, అంతమొందించేందుకు యత్నించినట్లు కేసు నమోదైంది. దీనికి సంబంధించి ఆదివారం నిందితుడి గుర్తింపు పరేడ్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లా జడ్జి సమక్షంలో నిందితుడిని గుర్తించే పరేడ్ ప్రక్రియలో రఘురామ పాల్గొన్నారు. ఈ కేసులో తులసి బాబు నిందితుడిగా ఉన్నారు. పరేడ్ అనంతరం రఘురామ మీడియాతో మాట్లాడారు. న్యాయస్థానం సమన్లతో కోర్టుకు వచ్చినట్లు చెప్పారు. “నా గుండెలపై కూర్చొని కొట్టిన వ్యక్తిని స్పష్టంగా గుర్తించా. తులసిబాబుకు కొందరు మద్దతివ్వడం అందరికీ తెలుసు. అతడికి, తెదేపాకు సంబంధం లేదని గుడివాడ వాసులు చెప్పారు. తులసిబాబు.. ఎస్పీ వద్దకు నేరుగా వెళ్లగల వ్యక్తి. మరోవైపు ఈ కేసులో కీలక నిందితురాలిగా ఉన్న గుంటూరు జీజీహెచ్ పూర్వ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ప్రభావతి కూడా అప్పటి ఏఎస్పీ విజయ్‌పాల్‌లా పెద్ద లాయర్లను పెట్టుకోవచ్చు. వారికి సుప్రీం కోర్టులోనూ బెయిల్ రాదని అనుకుంటున్నా. ఈ కేసులో అప్పటి కలెక్టర్ వివేక్ యాదవ్‌నూ ప్రశ్నించాలి. ఏ1, ఏ2ను విచారణకు పిలవకపోవడం ఆశ్చర్యంగా ఉంది” అని రఘురామ పేర్కొన్నారు.

## శివశక్తి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సంతృప్తిని ఇస్తుందన్నారు. శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ లీలావతి ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి 2 వేలకు మంది పైగా వృద్ధులు హాజరు కాగా కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగశ్రీను రాయల్ , నాయకులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మన్నవ



**గుంటూరు, మేజర్ న్యూస్** : గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఆదివారం గుంటూరు టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకల గురించి ఆయన మాట్లాడారు. ఆయన వెంట పలువురు తెదేపా నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణకు అభినందనలు : కందుల వేణు వర్ధన్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** తెలుగు సినీ నటులు నందమూరి బాలకృష్ణ కీ అరుదైన గౌరవం లభించింది అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, కందుల వేణు వర్ధన్ అన్నారు ఆదివారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ నటసింహం నందమూరి బాలకృష్ణను కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించారు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించిన పురస్కారాల్లో కళల విభాగంలో ఏపీ నుంచి ఆయన్ని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు కేంద్రం ప్రకటించింది. నటుడిగా ఆయన చాటుతున్న ప్రతిభ, రాజకీయ నాయకుడిగా, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి చైర్మన్‌గా ఆయన సమాజానికి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని అందుకే భారత ప్రభుత్వం అందిస్తున్న మూడో అత్యున్నత పురస్కారం పద్మభూషణ్‌తో సత్కరించినట్లు వెల్లడించారు నందమూరి బాలకృష్ణ నట ప్రయాణానికి గతేడాదే 50 ఏళ్లు పూర్తయ్యాయి. ఆయన నట ప్రయాణం స్వర్ణోత్సవంతో వరుస విజయాలతో సందడి సాగుతున్న వేళ బాలకృష్ణ పద్మభూషణుడు కావడం తెలుగు వారందరికీ ఎంతో గర్వకారణం అని కందుల వేణు వర్ధన్ అన్నారు.

## మానసిక వైద్యుల సంఘం శాఖకు అత్యున్నత రాష్ట్ర శాఖగా జాతీయ అవార్డు

### ఐదు దశాబ్దాలలో తొలిసారిగా ఏపీకి దక్కిన పురస్కారం : డాక్టర్ సేవా కుమార్



**గుంటూరు, మేజర్ న్యూస్ :**

జనవరి 22 నుండి 25 వరకు హైదరాబాద్ లో జరిగిన జాతీయస్థాయి మానసిక వైద్యుల సంఘం వార్షిక సమావేశంలో 2024 సంవత్సరానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మానసిక వైద్యుల సంఘం శాఖకు అత్యున్నత రాష్ట్ర శాఖగా అవార్డు ప్రదానం చేశారు. గత ఐదు దశాబ్దాలలో తొలిసారిగా ఈ పురస్కారం మన రాష్ట్రానికి దక్కింది. సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, వైజ్ఞానిక సదస్సులు నిర్వహించడంలో అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రం ముందంజలో నిలిచిన కారణంగా ఈ అవార్డు లభించిందంటే మన రాష్ట్రానికి గర్వకారణం. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా మానసిక వైద్య నిపుణులు మానసిక ఆరోగ్యంపై ఎన్నో అవగాహన, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా అనంతపురంలో డాక్టర్ యెండ్లూరి ప్రభాకర్ , గుంటూరులో డాక్టర్ ఐవియల్ నరసింహా రావు పూర్వ అధ్యక్షులుగా, విశాఖపట్నంలో డాక్టర్ జివియస్ మూర్తి ప్రస్తుత అధ్యక్షులుగా, కార్యదర్శిగా డాక్టర్ ఇవటూరి శరత్ చంద్ర పర్యవేక్షణలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను నిర్వహించి, యువ మానసిక వైద్యుల సహకారంతో జరిగిన విజ్ఞాన సదస్సులు ఈ పురస్కారాన్ని పొందడానికి దోహదపడ్డాయి.

## మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### - డొక్కా మాణిక్య వరప్రసాద్



**గుంటూరు మేజర్ న్యూస్ :**

భారతదేశ రాజ్యాంగ పీఠికలో ఉన్న సోషలిస్ట్ ,లౌకిక పదాలను తొలగించాలని, మత రాజ్యాంగాని రూపొందించాలని, మతోన్మాదులు భావిస్తున్నారని మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. 26న గుంటూరులోని లాడ్జ్ సెంటర్‌లో గల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తోపాటు సామాజిక ఉద్యమకారులతో కలిసి పూల దండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశంలో కుల, మత, వర్గ, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా ఐక్యంగా జీవించాలని కోరారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను కాపాడుకోవాలని, వాటిని వ్యతిరేకించే శక్తులను అడ్డుకోవాలని రాజ్యాంగ నైతికతను కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే డా. బి.ఆర్. అంబేద్కర్, గాంధీజీ లాంటి స్వాతంత్ర్య సమర యోధుల స్వప్నాలను నెరవేర్చుకోగలమ న్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ కుల, మత ప్రాంతీయ ఉన్మాదులు రాజ్యాంగాన్ని ప్రమాదంలోకి నెట్టడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రజాస్వామ్య వాదులు ఇలాంటి ఉన్మాదులను ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు రాధా మధా, ఎస్. ఆర్. శంకరన్ ప్రజా సంక్షేమ అధ్యక్షులు బత్తుల కోటేశ్వరరావు, మదర్ థెరిస్సా ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల కోటేశ్వరరావు, నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి, జై భీమ్ అధ్యక్షులు నల్లపు నీలాంబర్, వి.సి.కె. పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయసుధ, సీనియర్ జర్నలిస్ట్ విల్సన్, సామాజిక ఉద్యమకారులు మండాది సుబ్బారావు, సంకూరి రాజారావు, బీసీ నాయకులు సురేష్, న్యాయవాది వీర మహీందర్ తదితరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## కొడవలూరు లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### స్వేచ్ఛగా జీవించే హక్కును రాజ్యాంగం కల్పించింది : తాసిల్దార్ కే స్ఫూర్తి

**గుంటూరు మేజర్ న్యూస్ :**



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం లో కల్పించిన హక్కుల ద్వారా భారతదేశ ప్రజలు స్వేచ్ఛ జిగురుగా కలిసిమెలిసి జీవిస్తున్నారని నెల్లూరు జిల్లా కొడవలూరు తాసిల్దార్ కే స్ఫూర్తి అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ స్ఫూర్తి అధ్యక్షతన 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తాసిల్దార్ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. విద్యార్థులు.. కార్యాలయ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1950 జనవరి26. మన దేశానికి పూర్తి స్వతంత్రం రావటం జరిగిందన్నారు. ఈనాడు ప్రతి పౌరుడు స్వేచ్ఛ జీవిగా హక్కులను కలిగి జీవించడం అంటే.. అది మన భారత రాజ్యాంగం యొక్క స్ఫూర్తిదాయక మన్నారు. దేశభక్తిని ప్రతి ఒక్కరు వారి హృదయాల్లో కలిగి ఉండాలన్నారు. నేటి బాలలు రేపటి పౌరులుగా ఎదిగి. నవ నిర్మాణ భారతా వనిలో ప్రతి ఒక్కరూ ఐక్యతను కలిగి జీవించే లాగున కృషి చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా తాసిల్దార్ స్ఫూర్తి. విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు.

## వినుకొండ తెదేపా కార్యాలయంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

### జాతీయ పతాకం ఆవిష్కరించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**వినుకొండ మేజర్ న్యూస్**

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాతనే రాష్ట్రంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ పాలన నడుస్తుందన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత 6 నెలల్లోనే వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రజాస్వామ్య విలువలను పెంచుతున్నారని, రాజ్యాంగ విలువలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం ఏ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం గురించి చెప్పిందో అవే మనసావాచా కర్మణా కూటమి ప్రభుత్వం పాటిస్తుందన్నారు. వినుకొండ తెదేపా కార్యాలయంలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. త్రివర్ణ పతాకానికి వందనం చేశారు. ఈ సందర్భంగా వినుకొండ, రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు చాక్లెట్లు, మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఈ గణతంత్ర దినోత్సవానికి మరో ప్రత్యేకత కూడా ఉందన్నారు. పేదరికం లేని సమాజం కోసం సీఎం చంద్రబాబు 2047 కల్లా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించుకోవాలని, అభివృద్ధిలో అగ్రగామిగా ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. ఇదే సమయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా.. దేశం కోసం పోరాడిన లక్షల మందిని పోరాటస్ఫూర్తిని, కృషిని కూడా మననం చేసుకోవాల్సిన సమయం ఇదన్నారు. మనందరం హక్కులతో విధులు, పౌర బాధ్యతలు తప్పక గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





## జాతీయగీతం పాడుతున్న సమయంలో సెల్ ఫోన్ చూస్తున్న ప్రబుద్ధుడు

**బొల్లాపల్లి మేజర్ న్యూస్**

బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వెల్లటూరు గ్రామ సచివాలయం దగ్గర జెండా వందనం కార్యక్రమం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి వైఎస్ఆర్సిపి ఎంపీపీ గుండ్ల వెంకయ్య జాతీయ గీతం ఆలపిస్తున్న సమయంలో బాధ్యత రాహిత్యంగా తను సెల్ ఫోన్ చూసుకుంటూ ఉండటం పట్ల అక్కడున్న ప్రజలను దిగ్భ్యాంతికి గురి చేశాడు ఈ విషయంపై కొందరు నాయకులు కోపాదితులయ్యారు..



## దుగ్గిరాలలో ఘనంగా 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**



దుగ్గిరాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు .దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమా లోలు వేసి నివాళులర్పించి తదుపరి జాతీయ జెండాను ఎగురవేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలని కోరుతూ స్వాతంత్ర దినోత్సవ విశిష్టతను తెలియజేశారు .ఈ కార్యక్రమంలో. ఎంపీపీ షేక్ జబీన్ ,కే.సం నేని శ్రీ అనిత గూడూరు వెంకటరావు. వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,పసుపులేటి సాయి చైతన్య, పసుపులేటి శ్రీనివాసరావు ,జంపాల సుబ్బారావు ,ఈ ఈవోపీఆర్డి జవహర్ లాల్ నెహ్రూ, ఎంఈఓ కాజా శ్రీనివాసరావు పంచాయతీ సెక్రటరీలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

### విజేత ఐఐటి ఫౌండేషన్ స్కూల్ ఆధ్వర్యంలో



విజేత ఐఐటీ ఫౌండేషన్ స్కూల్ గుంటూరు లో 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ డైరెక్టర్ సురేష్, ప్రిన్సిపల్స్ జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా విజేత ఐఐటి ఫౌండేషన్ స్కూల్ డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య రాజ్యాంగ అవతరించి నేటికీ 75 ఏళ్లు పూర్తయి 76వ ఈటలో అడుగుపెడుతున్నామన్నారు. దీని వెనక ఎంతోమంది మహానుభావుల త్యాగఫలం ఉందని మరవకూడదని సురేష్ తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలుతో దేశ భక్తి గీతాలు ఆలపిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. గణతంత్ర దినోత్సవం విశిష్టతను స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గిరాల రైలు పేటలో ..



దుగ్గిరాల గ్రామంలోని రైలుపేటలోనూ, వంతెన వద్ద మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహా లకు బిజెపి పార్టీ, తెలుగు దేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు వంతెన వద్ద. చుండూరు ఉమా మహేశ్వరరావు జాతీయ. జెండాను ఎగురవేశారు. రైలు పేటలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహనికి. గూడూరు వెంకటరావు, వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, జంపాల సుబ్బారావు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగురవేశారు.

### రెవెన్యూ కార్యాలయంలో



దుగ్గిరాల గ్రామంలోని రెవెన్యూ కార్యాలయంలో ఎంఆర్ఓ ఐ.సునీత ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు, వేసి నివాళులర్పించి జాతీయ జెండాని ఎగుర వేశారు. తదనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జవహర్లాల్ నెహ్రూ, ఎంఈఓ శ్రీనివాసరావు డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ ఆర్ఐ త్రివేణి, ఎంపీపీ షేక్ జబీన్, కే. సంనేని శ్రీ అనిత, గూడూరు వెంకటరావు వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ పసుపు లేటి సాయి చైతన్య, జంపాల సుబ్బారావు ఏఎస్ఓ పివి సూర్యనారాయణ, సర్వేయర్ గోపాలరావు, చిట్టిబాబు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అవార్డు పొందిన ఏఈఓ ను అభినందించిన పలువురు అధికారులు

76వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్‌చే బెస్ట్ అవార్డును అందుకున్న అగ్రికల్చర్ కార్యాలయంలో పనిచేస్తున్న రమేష్ బాబును పలువురు అభినందించారు. విధులు పట్ల అంకిత భావంతో పనిచేసిన రమేష్ బాబును మండల. వ్యవసాయ శాఖ అధికారి పి.శిరీష, వ్యవసాయ శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందించారు.

### బెస్ట్ అవార్డు అందుకున్న రమేష్ బాబును అభినందించిన పలువురు అధికారులు.



దుగ్గిరాలలో మేజర్ న్యూస్ 76వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం గుంటూరు జిల్లా కలెక్టర్‌చే బెస్ట్ అవార్డు నుఅందుకున్న రమేష్ బాబును దుగ్గిరాల మండలంలోని పలువురు అధికారులు అభినందించారు. వ్యవసాయ కార్యాలయంలో పనిచేస్తున్న రమేష్ బాబువిధులు పట్ల అంకితభావంతో పనిచేస్తున్నందున బెస్ట్ అవార్డుకు ఎంపిక అవటం చాలా సంతోషకరమని మండల వ్యవసాయ అధికారి పి.శిరీష, కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందించారు.

### హిందూ ఫార్మసీ కళాశాలలో ..

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి నాగభూషణం తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విశ్రాంత డిఐజి వి.పురుషోత్తం హాజరయ్యారు. అనంతరం జాతీయ పతాకం జెండాను ఎగరవేసి ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులకు కవాతు / వందన సమర్పణ తిలకించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్మన్ ఆర్ రామకృష్ణ వహించారు. ఈ సందర్భంగా ఆయన గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన అనుభవాలను విద్యార్థులకు తెలిపారు. కళాశాల యాజమాన్యం విశ్రాంత డిఐజి పురుషోత్తంను శాలువాతో సత్కరించి మెమొంటోని అందజేశారు. గణతంత్ర దినోత్సవం వేడుకలు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఎన్ సి సి-బి పరీక్షల ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మన్నవ రాధాకృష్ణ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ప్రత్యూష, ఫార్మా డి డైరెక్టర్ డాక్టర్ సీతారామయ్య, డాక్టర్ వి. జవహర్ బాబు, ఎన్సిసి సిహెచ్ అజిత్ బాబు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఫీల్డ్ అసిస్టెంట్లను సన్మానించి. మెమొంటోను అందజేసిన ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు.



వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లను 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం దుగ్గిరాల ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు సన్మానించి మెమొంటోను అందజేశారు. మండల గ్రామంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు పృధ్వి, నిర్మల, మారుతిలను మండల కార్యాలయంలో ఘనంగా సన్మానించి మెమొంటోన అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సునీత, ఎంఈఓ,శ్రీనివాసరావు, ఈవోపిఆర్డి జవహర్లాల్ నెహ్రూ, షేక్ జబీన్, కె సంనేని అనిత, వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, గూడూరు వెంకటరావు, జంపాల సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసరావు, పసుపు లేటి సాయి చైతన్య, కేసంనేని వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

### శాసనమండలి ప్రాంగణంలో ..



గుంటూరులో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులద్వారా భారతదేశ ప్రజలు స్వేచ్ఛగా కలిసిమెలిసి జీవిస్తున్నారని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వెలగపూడిలో ఉన్న శాసనమండలి కౌన్సిల్ ప్రాంగణంలో ఆదివారం ఫ్లాగ్ హెూస్టింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం పాల్గొని స్వర్గీయ మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 26న మన దేశానికి పూర్తి స్వతంత్రం రావటం జరిగిందన్నారు. దేశభక్తిని ప్రతి ఒక్కరూ వారి హృదయాల్లో కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు

### చౌత్రా సెంటర్లోని ఉర్దూ పాఠశాలలో



గుంటూరు చౌత్రా సెంటర్లోని ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి వారి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉర్దూ డి.ఐ, ఎం.డి. ఖాసిం జండా వందనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చి ఇప్పటికీ 75 సంవత్సరాలు పూర్తి అయిందని, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ సందర్భంగా జరుపుకుంటున్నామని అన్నారు. భారత పౌరులందరూ భారత రాజ్యాంగ పట్ల విధేయత చూపుతూ దానిని గౌరవిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదిగినప్పుడే భారతదేశం సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ డి.ఐ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జెండా ఆవిష్కరణ చేసిన సివిల్ జడ్జ్



వినుకొండలో.. 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు న్యాయమూర్తియం మహతి జెండా ఆవిష్కరణ చేసినారు.వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం జరుపుకునేందుకు మనందరం ఎంతో గర్వకారణంగా భావించాలి. రిపబ్లిక్ డే సందర్భంగా మన భారతదేశం రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామిక విలువలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తెలుసుకోవడం అనేది తప్పనిసరి. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ అందరికీ సమాన హక్కులు కల్పించింది. భారత రాజ్యాంగం అందించిన సమాన హక్కుల వల్ల ఈ దేశంలో అత్యున్నత రాష్ట్రపతి పదవిలో ఒక పేద గిరిజన మహిళ ఉన్నారంటే అది మనందరికీ ఎంతో గర్వకారణం,అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె ఎస్ ఎం వి నాయుడు, సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ గాలి నాగరాజు,జాయింట్ సెక్రటరీ యలవర్తి శ్రీనివాసరావు, కోశాధికారి చీమకుర్తి బ్రహ్మం. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దండే వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు ముప్పాళ్ళ జ్ఞానేశ్వర రావు, సీనియర్,జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది, పోలీసులు, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు.

### బిజెపి కార్యాలయంలో ..



గుంటూరు: భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరంవారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నేరళ్ళ మాధవరావు, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, పాలపాటి రవికుమార్, రాచుమల్లు భాస్కర్, చరక కుమార్ గౌడ్, వైవీ సుబ్బారావు, పద్మనాభం, మంత్రి సుగుణ, వెలగలేటి గంగాధర్, అనుమోలు ఏడు కొండలు గౌడ్, దానబోయిన శివయ్య, వరికూటి వీర సుధాకర్, కంతేటి బ్రహ్మయ్య, ఆవుల రాము, సురేష్ జైన్, సాంబయ్య, దుర్గా ప్రసాద్, కారంశెట్టి రమేష్, మాధవరెడ్డి, స్టాలిన్, సురేష్, రామచంద్రరావు, అంజిరెడ్డి, సోమశేఖర్, నరసింహామూర్తి, నర్సింహా రావు, సాయి బాబా, జితేంద్ర గుప్తా, దేసు సత్యన్నారాయణ, చలపతి రావు, తాడువాయి రామకృష్ణ, కోలా రేణుకాదేవి, నాగమల్లేశ్వరి, రమణ, అబ్దుల్ రషీద్, షేక్ సాంబ శివరావు, రావుల రాజశేఖర్, రమాదేవి, మండల అధ్యక్షులు లక్ష్మణ రావు, పవన్, గాయత్రి, గాలేటి బాబు, పురుషోత్తం, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ గుండెల్లో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక స్థానం : ఆళ్ళ హరి



**గుంటూరు మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ మనసులో పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే క్రమంలో పారిశుధ్య కార్మికులు పడే కష్టం వర్ణనాతీతమన్నారు. పారిశుధ్య కార్మికులకు యావత్ సమాజం ఎప్పుడూ ఋణపడి ఉంటుందన్నారు. కార్మిక లోకానికి జనసేన ఎప్పుడూ అండగా ఉంటుందని ఆళ్ళ హరి అన్నారు. రాష్ట్ర రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, జనసేన నగర కార్యదర్శి మెహబూబ్ బాషా, చెన్నం శ్రీకాంత్, మాదుగుల నరసింహ, పల్లె పవన్ తదితరులు పాల్గొన్నారు.

## 7600 కోట్ల జి.ఎస్.టి రెవిన్యూ లక్ష్యంగా పనిచేద్దాం

**- సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ సాధు నరసింహారెడ్డి**



**గుంటూరు, మేజర్ న్యూస్:** జి.ఎస్.టి ఉద్యోగులు దేశ ఆర్థికాభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని ఐదు జిల్లాల( ప.గో, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు) సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి సూచించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం గుంటూరు కన్నవారితోటలోని జి.ఎస్.టి భవన్ లో జాతీయ పతాకాన్ని కమిషనర్ ఆవిష్కరించి, మాట్లాడారు.ఈ సందర్భంగా అంకితభావంతో పనిచేసిన అధికారులకు కమిషనర్ ప్రశంసాపత్రాలు అందచేసారు. శాఖకు వారందించిన అద్భుతమైన సేవలను ప్రశంసించారు.తొలుత అధికారులు నిర్వహించిన పెరేడ్ లో కమిషనర్ పాల్గొని, గౌరవ వందనం స్వీకరించారు.నల్లపాడు కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు జానపదం, శాస్త్రీయ నృత్యాలతో అలరించారు. కాసుల కృష్ణంరాజు చేసిన మ్యాజిక్ షో, డ్రాగన్ షో లు ఉద్యోగులను మంత్ర ముగ్ధుల్ని చేశాయి.

## రాజ్యాంగం ప్రాథమిక హక్కుగా ఇచ్చిన విద్యను కాపాడుకుందాం




**గుంటూరు మేజర్ న్యూస్ :** స్థానికంగా ఉన్నటువంటి గుంటూరు నగరం బ్రాడీపేట 2/7వ లైన్ ఎస్ఎఫ్ఐ నగర్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పీటికని చదివించడం జరిగింది. తదుపరి ఎస్ ఎఫ్ ఐ నగరం నూతన కమిటీని 30 మందితో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి నళినీకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ ముఖ్య అతిథులుగా ఉన్నారు . వారు మాట్లాడుతూ గుంటూరు టౌన్ ఎస్ ఎఫ్ ఐ కమిటీలో అధ్యక్ష కార్యదర్శులుగా నరేంద్ర, యశ్వంత్ ఉపాధ్యక్షులు షేక్ సుభాని, షంషీర్,భాను,మనోజ్ సహాయ కార్యదర్శులు రాజ్, రాకేష్,నాని, త్రినాథ్, గంగాధర్ సోషల్ మీడియా ఇన్ఛార్జ్ జాన్ రాజ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రానున్నటువంటి రోజుల్లో గుంటూరు టౌన్ అభివృద్ధి కొరకు విద్యార్థుల సమస్యలు పరిష్కరించే దిశగా ఈ కమిటీ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కృష్ణ కాంత్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ సమీర్ తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహశీల్దార్‌గా కె వి గోపాలకృష్ణ



**తెనాలి, మేజర్ న్యూస్** తెనాలి మండల తహశీల్దారు గా పనిచేస్తున్న కె వి గోపాలకృష్ణ 76వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చేతలమీదుగా ఉత్తమ తహశీల్దార్ అవార్డును అందుకున్నారు. ఆయన అవార్డు అందుకోవడం పట్ల పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్‌లో ఇదే అంకితభావంతో పనిచేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

## వినుకొండను చంబల్‌లోయగా మార్చిన నీచ చరిత్ర బొల్లాది: చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్** వినుకొండ నియోజవర్గాన్ని ఐదేళ్లు చంబల్‌లోయగా మార్చిన నీచ చరిత్ర బొల్లా బ్రహ్మనాయుడుదని అని ధ్వజమెత్తారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఐదేళ్లు తప్పుడు కేసులు, దొంగతనాలు, హత్యలు, అత్యాచారాలకు వినుకొండను కేరాఫ్‌గా మార్చిన వ్యక్తి ఇప్పుడు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా కనిపిస్తోందంటూ చురకలు వేశారు. రషీద్ హత్య కేసు, వైకాపా వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారంటూ మాజీ ఎమ్మెల్యే బొల్లా శనివారం చేసిన వ్యాఖ్యలపై ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు జీవీ. బొల్లా హయాంలో ఏరోజైనా ప్రజాస్వామ్యాన్ని కాపాడారా అని ప్రశ్నించారు. రైతులపై హత్యాయత్నం కేసులు పెట్టిన నీచ చరిత్ర మరిచిపోయారా అని మండిపడ్డారు. బొల్లా ఒక అరాచకశక్తిగా మారాడు కాబట్టే ప్రజలు ఎవర్నీ ఓడించని మెజార్టీతో ఓడించారన్నారు. నిజానికి రషీద్, జిలానీ ఇద్దరూ ఒకప్పుడు పీఎస్ ఖాన్ అనుచరులు. అనుకోకుండా వారిద్దరి గొడవవస్తే జిలానీ ఇంటిమీద పడ్డారని ఆ సమయంలో జిలానీ లేకపోతే వాళ్ల అన్న జింజానీని కిరాతకంగా కొట్టారు. ఇంట్లో సామాను ధ్వంసం చేశారు. బుల్లెట్ బండి కాల్చేశారు. ఇంతకిరాతకం చేసిన వాళ్లపై కేసులు పెట్టనీయలేదన్నారు. ఆ రోజు సరైన చర్యలు తీసుకుంటే రషీద్ చనిపోయేవాడా జిలానీ జైలుకు పోయేవాడా అని ప్రశ్నించారు. వాటి అన్నింటికీ బొల్లానే కారణం కాదా అని నిలదీశారు. పైగా నాటి జింజానీ ఇంటిపై దాడి కేసులో వాళ్లే లొంగి పోయి, ఇప్పుడు వాళ్లే ఆరోపణలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. మొత్తం 22మంది నిందితుల్లో ముందు ఇద్దరు లొంగిపోయి బెయిల్ తెచ్చుకున్నారు. తర్వాత మరో 20మంది లొంగిపోయి, నేరం అంగీకరించి, రిమాండ్‌కు పెట్టమని కోరి ఇప్పుడు ఆరోపణలు చేయడం విచిత్రంగా ఉందన్నారు. తప్పు చేసిన వాడు ఏ పార్టీ అయినా శిక్షించాల్సిందే అని అమయాకులు బలికాకూడదనే తానెప్పుడు ఆలోచిస్తా అన్నారు. తెలుగుదేశం పార్టీ విధానం కూడా అదే అని తెలిపారు. కేసు సజావుగా దర్యాప్తు సాగనిచ్చి ఉంటే అమాయకులు ఉంటే బయటపడేవారు కదా... అందుకు అవకాశం ఇవ్వకుండా 20మంది ఒకేసారి ఎందుకు లొంగిపోయారో చెప్పాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో రౌడీయిజం, గూండాయిజం చేసినా ఉపేక్షించే ప్రసక్తే లేదని, ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. వల్లెపు శేషమ్మ అనే మహిళను బతికుండగానే చనిపోయినట్లు రికార్డుల్లో రాసేసి పింఛను తీసేశారని, ఇది దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. ఇది అన్యాయమని ఏనాడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. 70 ఏళ్ల వృద్ధురాలిపై అతి కిరాతకంగా మానభంగం చేస్తే ఆరోజు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అలాంటి బొల్లా బ్రహ్మనాయుడు అధికార పార్టీని నోటికొచ్చినట్లు మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అతడి హయాంలో తప్పుడు కేసులు పెట్టిన దానికి క్షమాపణ చెప్పాలని, ఎంతోమంది తెదేపా కార్యకర్తలపై కేసులు పెట్టించి అన్యాయంగా జైలులో పెట్టించారన్నారు. ప్రజలకు క్షమాపణ చెప్పి తప్పులను సరిదిద్దుకోవాల్సిన బాధ్యత బొల్లాపై ఉందన్నారు. వక్ఫ్ బోర్డు, ముస్లిం మైనార్టీలు, క్రిస్టియన్ల ఆస్తులను కాపాడే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. ఒక్క సెంటు కూడా అన్యాక్రాంతం కాకుండా ఎన్డీఏ ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. గత తెదేపా హయాంలోనూ దోపిడీలను అరికట్టామని, మధ్యలో వైసీపీ పాలన వచ్చినప్పుడు బొల్లా లాంటి వ్యక్తులు ఏబీఎం ఆస్తులను కొల్లగొట్టే ప్రయత్నం చేశారన్నారు. బొల్లా నరసరావుపేటలో ఏబీఎం ఆస్తులను అక్రమంగా ఎందుకు కొన్నారని, కారుచౌకగా ఏబీఎం ఆస్తులను కొట్టేశారని, కాదని చెప్పగలరా? అని ప్రశ్నించారు. తొలుత బొల్లా తన పేరుతో కొని తర్వాత కంపెనీ పేరుపైకి మార్చుకుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. క్రిస్టియన్ మైనార్టీల ఆస్తులు దోచుకున్న వ్యక్తి బొల్లా అని ఆరోపించారు. వినుకొండ ఏబీఎం ఆస్తులను కొనడానికి బొల్లా విశ్వప్రయత్నం చేశారని, కుదరకపోవడంతో బురద జల్లుతున్నారని మండిపడ్డారు. తాను ఏనాడు క్రిస్టియన్, మైనార్టీలకు చెందిన సెంటు భూమి కొనలేదన్నారు. బొల్లాకు చిత్తశుద్ధి ఉంటే నరసరావుపేటలో కొనుగోలు చేసిన భూములను వెనక్కి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. బొల్లా కల్లబొల్లి కబుర్లు చెప్పి ఎదుటివారిపై బురదజల్లే కార్యక్రమం పెట్టుకున్నారని, ఎంత బురదజల్లినా ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. వినుకొండలో శిలువ పగులగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించామన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో దేశభక్తిని మేల్కొలపాలి : డా.మంగాదేవి








**గుంటూరు మేజర్ న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్ చేతనలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం తరువాత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ మంగాదేవి దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని ఒడ్డిన త్యాగధనులను, నవ భారత నిర్మాణానికి దిశా నిర్దేశం చేసిన మహనీయులను నిత్యం స్మరించుకుంటూ వారు చూపిన మార్గంలో పయనించేలా విద్యార్థులలో చిన్ననాటి నుండే స్ఫూర్తిని నింపవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన బాలకుటీర్ పూర్వ విద్యార్థి పూర్ణ ప్రశాంత్ మాటాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు బానిసలు కాకుండా గొప్ప వారి జీవిత గాథల నుండి స్ఫూర్తిని పొందుతూ జాతి గర్వించే విధంగా జీవితాలను మలచుకోవాలని సందేశమిచ్చారు. ఆత్మీయ అతిథులుగా పాల్గొన్న ఆర్.వి.ఆర్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ మన దేశాన్ని మనం గౌరవించుకున్నప్పుడే మనం మన ఉనికిని కాపాడుకోగలు గుతామని అన్నారు. మరొక ఆత్మీయ అతిథి బాలకోటి పూర్వ విద్యార్థి రాఘవ దేవి మాట్లాడుతూ మనం ఎంత ఎత్తుకు ఎదిగినా మాతృ మూర్తిని, మాతృదేశాన్ని మరువకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిఏఓ రఘురాం, చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి, ప్రిన్సిపల్స్ నర్సరీన్ మల్లికార్జునరావు వెంకటేశ్వర్లు లక్ష్మీ ప్రసన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సభానంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## సోమవారం వినుకొండలో ప్రజా దర్బార్ నిర్వహించనున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**వినుకొండ, మేజర్ న్యూస్ :**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వినుకొండ ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపాయి. సోమవారం వినుకొండ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జరగబోయే ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ నేరుగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ప్రజా దర్బార్ జరుగుతుందన్నారు. స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడే తక్షణం పరిష్కార చర్యలు చేపట్టేందుకే ప్రజా



దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినుకొండ గ్రామీణ మండలంలోని అన్నిగ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సమస్యలు, శాంతిభద్రతలు, పథకాల అందుబాటులో సమస్యలు సహా ఇబ్బందులను జీవీ దృష్టికి తీసుకుని రావొచ్చని పేర్కొన్నారు. అన్నివిభాగాల అధికారులు కూడా అక్కడే అందుబాటులో ఉంటారని, వెంటనే పరిష్కారాలు చూపిస్తారన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమం అనంతరం మండల అభివృద్ధి, చేపట్టాల్సిన పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షిస్తారని తెలిపారు.

## కృష్ణ మాదిగకు పద్మశ్రీ హర్షణీయం

**తెనాలి, మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించడం హర్షణీయమని మాస్ వ్యవస్థాపకులు, తెదేపా నాయకులు సుద్దపల్లి నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ళ నుంచి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా ఎన్నో పోరాటాలు చేస్తూ సమాజంలో పీడిత ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై గలమెత్తారన్నారు. నాడు గుండె జబ్బుతో బాధవుడుతున్న పేద చిన్నారి కొరకు చేసిన పోరాటమే నేడు ఆరోగ్యశ్రీ పథకమన్నారు. రెండు రాష్ట్రాలలోని వికలాంగులకు పింఛన్లు పెంచాలని డిమాండ్ చేసి సాధించారన్నారు. ఆయనకు పద్మశ్రీ రావడం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవమన్నారు. తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశంలో ఉన్న మాదిగలంతా ఆనందపడాల్సిన విషయమన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

### నకరికల్లు శ్రీ వంగవెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



నకరికల్లు శ్రీ వంగా వెంకటరెడ్డి జిల్లా ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు టి నగేష్ , ముఖ్య అతిథి జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అలీబాష పాల్గొని వారు ఈ సందర్భంగా అల్లి భాష మాట్లాడుతూ ఈరోజు రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు, ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారత దేశం అని , ధర్మ బద్ధంగా నడిచే దేశం ఏదైనా ఉన్నది అంటే అది భారత దేశం అని ఈ దేశం లో పుట్టడం మనఅందరికి గర్వకరణమని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో కష్టపడి చదివితే తప్పనిసరిగా ఉన్నత స్థాయికి చేరుకోగలరని అన్నారు. మన యంయల్యే శ్రీ కన్నా లక్ష్మీనారాయణ పాఠశాల అభివృద్ధి కొరకు కృషిచేస్తున్నారని, వారు విద్యార్థుల కొరకు వారి సొంత ట్రస్టు ద్వారా స్కలర్ షిప్ఇస్తున్నారు మీరు కూడా గ్రేడ్ ఒన్ మార్కులు తెచ్చుకొని మన కన్నా చేతులమీద బహుమతులు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కాస మల్లిఖార్జునరావు చింతా పుల్లయ్య అధ్యాపకులు విద్యాధిని విద్యార్థులు మరియు నాయకులు బత్తిని గంగయ్య అనుమోలు శ్రీను బత్తిని శ్రీనివాస్ మునవర్ బాజి ఆకుల వెంకటేశ్వర్లు రాజేశ్వరరావు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ కేంద్ర కార్యాలయంలో ..



మంగళగిరి: భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76 వ ఏటా అడుగుపెట్టిన సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తో పాటు పెద్ద ఎత్తున నేతలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేడు భారత ప్రజలు స్వేచ్ఛావాయులు పీలుస్తున్నారని.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అశోక్ బాబు, జంగా కృష్ణమూర్తి, టీడీపీ సీనియర్ నాయకులు ఏవీ. రమణ, బ్రాహ్మణసాధికారసమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్, అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, నాదెండ్ల బ్రహ్మం చౌదరి, రిసెప్షన్ కమిటీ సభ్యులు పర్చూరి కృష్ణ, హాజీ హసన్ బాషా, నేతలు దేవినేని శంకర్ నాయుడు, కనకాచారి, ధామోదర్, చెన్నుపాటి గాంధీ, మైనార్టీ కార్యదర్శి మహ్మద్ నూర్, డాక్టర్ సోయబ్ మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### గుండ్లపాడులో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





వెల్దుర్తి : వెల్దుర్తి మండలం లోని గుండ్లపాడు గ్రామం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్లపాడు లోని ప్రభుత్వ పాఠశాల మరియు విద్యుత్ కేంద్రం నందు జాతీయ జండాను ఎగురవేసి స్వాతంత్ర సమర యోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువ నాయకులు తోట వీరాంజనేయులు మాట్లాడుతూ అనేక మంది స్వాతంత్ర సమరయోధుల కృషి ఫలితమే భారతదేశాన్ని ఈరోజు స్వతంత్ర దేశంగా మార్చిందని అన్నారు. అదేవిధంగా భారతదేశంలో రాజ్యాంగాన్ని ఆవిష్కరించుకొని నేటితో 76 వసంతాలు పూర్తయ్యాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుండ్లపాడు టిడిపి నేతలు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యుత్ కేంద్రం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### కార్పొరేషన్ కార్యాలయంలో ..



మంగళగిరి– తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత కార్పొరేషన్ కమిషనర్ అలీం భాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం కృషి చేస్తూ తమ తమ విధుల పట్ల నిబద్ధత కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన నగరపాలక సంస్థ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కమీషనర్ కె.శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, ఎస్.ఈ శ్రీనివాస రావు, సెక్రెటరీ దివ్య కుమారి, పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవరావు గౌడ్, ఇతర శాఖాధిపతులు, నగరపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు



మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో 76వ గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యఅతిథిగా బార్ అసోసియేషన్ కార్యదర్శి మాలపాటి సురేంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశంలో అత్యున్నతమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల, మతాలు భేదం లేకుండా దేశంలో పౌరులందరూ సామానులే అని చెప్పేది భారత రాజ్యాంగం తప్ప, వేరే రాజ్యాంగం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ ట్రస్ట్ చైర్మన్ కారుమంచి రామారావు, కార్యదర్శి గరికముక్కు డేవిడ్, సభ్యులు బూసి గోవిందరాజు, బియ్యపు యాకోబు, బందు అకాడమీ డైరెక్టర్ నాగేశ్వరరావు, న్యాయవాది రామ్మోహన్ రెడ్డి, నాయకులు విన్నకోట శ్రీనివాసరావు, రంగశెట్టి పెద్దబ్బాయి, చీకుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### మంగళగిరి -తాడేపల్లి ఉండవల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంవద్ద ..



మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఉండవల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంవద్ద ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మంగళగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ షేక్ సలీం ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా సలీం జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం.. మన జాతీయ స్వేచ్ఛా పోరాటానికి స్ఫూర్తినిచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సోదరభావం గొప్ప ఆదర్శాలకు పునః అంకితం చేయబడిన రోజు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దర్శనపు శ్యామ్యూల్ మాట్లాడుతూ 75 ఏళ్లుగా రాజ్యాంగం మన దేశానికి సమగ్ర దిశానిర్దేశం చేస్తోందని, రాజ్యాంగ స్ఫూర్తిని శాశ్వతంగా వర్ధిల్లేలా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని% రాజ్యాంగాన్ని రచించి మన దేశం గణతంత్ర రాజ్యాంగా అవతరించేందుకు తమ జ్ఞాన సంపదను ధారపోసిన మేధావుల ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాల న్నారు. రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకిక వాద మౌలిక విలువలను అనుసరిస్తూ ఆ స్ఫూర్తిని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ల వెంకటస్వామి,బీసీ నాయకులు గుడిపాటి అర్జున్ రావు,మంగళగిరి మండల అధ్యక్షులు కృష్ణ చౌదరి,చిలక కార్తీక్, జిల్లా యస్సి సెల్ సమర్పణ కుమార్, ఉండవల్లి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చవ్వాకుల రాఘవరావు,ఐఎన్టియూసీ కార్యదర్శి మున్నంగి దశరథరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఆదెయ్య, జాయింట్ సెక్రెటరీ పోతురాజు, ఉప కార్యదర్శి కళ్ళం సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







## ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుంటూరు సమాచారం శాఖ

## సమాచార శాఖ డిడి రఫీ, జె. శ్యామ్‌కు ప్రశంసా పత్రాలు

### అభినందించిన కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు అబ్దుల్ రఫీక్, డివిజనల్ పౌర సంబంధాల అధికారి జే. శ్యామ్ కుమార్, టైపిస్ట్ సిహెచ్.శివరామక్రిష్ణలకు జిల్లా కలెక్టర్ ఎస్. ఆదివారం నాగలక్ష్మీ ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.

# రిపబ్లిక్ డే.. ప్రజాస్వామ్య పండుగ

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రిపబ్లిక్ డే అతిపెద్ద ప్రజాస్వామ్య పండుగ అని, ఇది ప్రతి భారతీయుని గుండెల్లో నిలిచిపోయే రోజని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని అంజుమన్ ఈ ఇస్లామియా స్కూల్ లో జాతీయ జెండా ఆవిష్క కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలు, మతాల మేలు కలయికని చెప్పారు. మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేసే ఏకైక రాజ్యం భారతదేశమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు సామరస్యంతో జీవించడానికి రాజ్యాంగం పునాది వేసిందన్నారు. భారతదేశానికి స్వేచ్ఛ కోసం పోరాడిన యోధుల వారసత్వాన్ని మనం కొనసాగించాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును రూపొందించడంలో యువత తమ పాత్రను ప్రతిబింబించాలన్నారు. యువకులు భవిష్యత్ నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. గణతంత్ర దినోత్సవం కేవలం గతాన్ని వెనక్కి తిరిగి చూడటమే కాదని, ఉజ్వల భవిష్యత్తు కోసం పునాదులు వేసుకునేందుకు వేదిక అని పేర్కొన్నారు. మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందని తెలిపారు. శాంతి, సమానత్వం, న్యాయం మన రాజ్యాంగానికి మూల పీఠికలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ఈ ఇస్లామీయ స్కూల్ ప్రిన్సిపల్, టీచర్స్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్: 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు: జి.శ్రీనివాసరావు సెల్: 9959426987 ఆర్.డి.నాయక్ సెల్: 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | |
|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్: 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్: 9959426987 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్: 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్: 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్: 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్: 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్: 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్: 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్: 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్: 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్: 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్: 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్: 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్: 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్: 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్: 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్: 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్: 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్: 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్: 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్: 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్: 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్: 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్: 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్: 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్: 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్: 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్: 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్: 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్: 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్: 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్: 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్: 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్: 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |